కథ :

# "నీడకోసం"

కార్మిక

"'అతారె' లేని సుతారి ఏడూళ్లిండ్లకు గోడలు పెడుతనన్నడట। గట్లనే వున్నది నీ శాత్రిం" అన్నది సూర్యమ్మ అంబాక భర్త చెప్పినమాటలువిని కోపం తెచ్చుకొని. వీరయ్య అన్నంతిని బేరివ్‌మని చెయ్యికడుక్కుంటూ....

"నీ యక్క నాలుగురోజులాగరాదు। సూసుకుంటుండంగనే ఎన్నోంటిల్లు కడుతనో!" అన్నడు. దానిమీద సూర్యమ్మ గఁయ్....మని లేచింది.

"మాటమాట్లాడితె నడుమ గదెందుకత్తది? నీయక్కట! అక్క........నాపేరు జాతాల పోశెట్టి. మూడెడ్లు ముప్పయ్యారుదొడ్లు అన్నట్టుగనేపాటగని అదికట్టింది లేదాయె పెయింది లేదాయె! నువ్వుకట్టేవరకు అసలాడ సింగరేణి కంపినే లేవి పోద్ది" (బొగ్గుకంపిని) అనుకుంట తిన్న కంచాలు తీసుకుని బయటకువచ్చి గుడిశె వెనుకదిక్కుపోయింది. అడవి దంతెపొరకతడకల మీదనుంచి ఆవలదిక్కు నీళ్లు పోసింది. తడికెల ఆవల చీకట్లోంచి ఒకమానవాకారం చేత్తోచెంబుపట్టుకుని సణుక్కుంట దూరంపోయింది. సూర్యమ్మకు ఆ స్థితిచూడగానె నవ్వువచ్చింది. మరోసారి అయితె ఎంతతిట్టిపోసేదో? కంచాలు అట్లచేత్తోపట్టుకొని చప్పుడుకాకుంట నవ్వింది. నవ్వుతూ నవ్వుతూనె

"దీనింట్లపీనుగెల్ల। జాగేడదొరుకలేదో? "అని" బతుకులుపాడుగాను ఎంత అద్వాన్నమైపోయినయ్? అరిసెయ్యేల్సు జాగలేకుంటాయె" అన్నది కంచాలు కడుక్కుంటూ సూర్యమ్మ యింకాచాలా చాలాఅనుకుంది. బాయిపనోళ్ల బతుకుల గురించి రోజు అనుకున్నట్టేఅనుకొని నిట్టూర్చింది. తిరిగి యింట్లకువస్తుంటే బజారు నుంచి కొడుకు నారాయణ తిరిగొచ్చి పందిరికింద మంచంల 'అటుమూటు'గ పండుకున్నడు. సూర్యమ్మ కొడుకు వాలకంచూసి మళ్లనిట్టూర్చింది. గుడిశెలోపల కిరోసిన్ దీపం గుడ్డిగానెవెలుగుతోంది....పాతనులుకమంచంలో కూర్చునిమోదుగాకుచుట్ట చుటుకుంటున్న భర్తనుచూసి 'యింత' కోపంతెచ్చుకున్నది. చేతిలో కంచాలు విసురుగ పెట్టేసి మంచం దగ్గరికి వచ్చి

"ఎన్నిసార్ల జెప్పినా....దున్నపోతుమీద వానగురిసినట్టేనాయె! గటు పోరని దిక్కుసూడు. నీకు తిండెట్లపెయినబడ్తాంది?....అదెపాయె ఓనూరో యాబయో

పోనియ్ ఏన్నన్న యిల్లుకిరాయికి తీసుకొమ్మనిచెప్పినా యినకపోతివి 'లగ్గమంటచేసి ఆర్నెల్లాయెగని యిదువారకు తీసుకపెయ్యందిలేద'ని మీయయ్యవ్వరాలు అవాడనుంచి యీవాడకు యినచ్చెటట్టు అంటాంది ఏరికేనానీకు?" అన్నది సూర్యమ్మ లోగొంతుతో

"నా తండ్లాటంత మిలమిలసూసుకుంట ఎట్లన బుదయితదె నీకు?"

"మాతండ్లాట్తానవ్!" మూతితిప్పింది సూర్యమ్మ!

"నా తిప్పలునీకేమెరుకలే....మరి తీసుకచ్చుకొమ్మని చెప్పకపోయినవ్.... మనం గా పందిరి కిందపన్నాతెల్లారుద్ది" అన్నాడు వీరయ్య చుట్టకొరుకుతూ

"శనివారం బాయిలు బందేసాయె పొయ్యి కోడన్ను తీసుకరారాదు బిడ్డాఅంటె నప్పుడు లేదు నతిలేదు అదేదోపొయ్యి నువ్వెచెప్పు" అన్నది సూర్యమ్మ. వీరయ్య లేచి దర్వాజలోంచి బయటకు చూసిండు. ఎదురు గుడిసె వాళ్ల అంటించిన బొగ్గు పొయ్యి వెలుగు తడిక సందుల్లోంచి మంచంల పడుకున్న నారాయణ ముఖంమీద ఎర్రగా పడుతోంది. చాలాసేపు కొడుకునుచూసిండు. ఏదో ఆలోచనల్లపడి నలిబడిపోయిండు.

తండ్రికొడుకులు యిద్దరు సెవెనింక్లైన్ (7వ నంబర్ బొగ్గుగని)లో పనిచేస్తున్నరు. తండ్రి కోల్ఫిల్లర్, కొడుకు బదిలీఫిల్లర్గ (టెంపరరీకోల్ఫిల్లర్) పని చేస్తున్నారు తండ్రితోపనిచేసే 'జలాల్' తన పిల్లిగెడ్డాన్ని సవరించుకుంటు అప్పుడప్పుడు ఆ విషయంగురించే చాలాచమత్కారంగ "పులి కడుపున పులి కోల్ఫిల్లర్ కడుపున బదిలీఫిల్లర్" అని నవ్వుతడు. నారాయణ పదోతరగతిదాక చదివిండు. గనిలో పనిలోచేరి కొంతకాలమేఅయింది కాబట్టి ఆరోగ్యంగనే వుంటడు. పైగా యీడుమీదున్నమనిషి. వీరయ్య అట్ల నిలబడి కొడుకును చూస్తావుండే నారాయణ మాత్రం పోయిన ఎండాకాలంలో పెండ్లిచేసుకున్న తనభార్య గురించి ఆలోచిస్తున్నడు. భార్య అంటె చంద్రి. చంద్రికి తనకు పెండ్లయిఆరునెలలైంది అదేమురికి పేటలో. ఆ చివరి రేకుల పెడ్డు తనమామది. పెండ్లిఅయినంక చాలాసార్లు అటు పోతూనో యిటుపోతూనో చూసుకొని ముసిముసిగ నవ్వుకునేటోల్లు. వాళ్లసరసం ఆ ముసిముసి నవ్వులతోనె సరిపెట్టుకోవలసి వచ్చేది. లోపటలోపట నారాయణ బాగా బాధపడేవాడు. పెండ్లిఅయి యింతకాలం అయినా భార్యను తీసుకరానందుకు అదోతరీఖమొఖం చిన్న బుచ్చుకునేటోడు. తీసుకొస్తెమాత్రం ఏంలాభం? ఒకేఒక్క

617

గుడిశె పోనీ పక్కన రెండు సిమెంటురేకులుకొని పెట్టు తీరుగవేద్దామంటె అరిచెయ్యి వెడల్పు జాగాకూడాలేదు. అవుతలికి యిపుతలికి పోవాలంటెనే ఎంతో దూరం బోవాలె. ఆపాటికి ఆసామికి గోఛిలోనెవడుతుంది; అంతదూరం మరి,

నారాయణ మంచంలో అటూయిటూ అసంతృప్తిగా కదిలిండు ఆ కదలికలో సహజంగ ఆ వయస్సులో మరోమనిషి పొందుకోసం పడే న్యాయమైన ఆరాటం వున్నది. అదినెరవేరడం లేదని అసంతృప్తి వున్నది.

చిన్నగుడిశెమీద, కన్నవాళ్లమీద ఒక్కోసారికోపంవస్తుంది. సరిగ్గా అదే కోపం యిప్పుడూ వచ్చింది. వీరయ్య ఆలోచనల్ని ఆపేసుకుని మంచంపక్కకు నడిచిండు. మీద నీడ పడటంలో కొద్దిగాతలతిప్పి చూసిండు· చూసి అలక్ష్యంగా అటు తిరిగిపడుకున్నడు నారాయణ. వీరయ్యకు ఎట్లా చెప్పడమో తోచలేదు. పైనపందిరి కట్టెను ఆసరాగపట్టుకుని నారాయణను వుద్దేశించి,

"అవ్వపొద్దట్నుంచే చెప్తాందట! పోయి 'పొల్లను' తీసుకచ్చుకోరాదు బిడ్డా!" అన్నడు. నారాయణమంచంలనుంచి చివ్వునలేచిండు లేచి చెప్పులు తొడుక్కచ్చుకోని బయటవీధిలోకివచ్చిండు. వీధి సన్నగావున్నది చెత్తగావున్నది. మురుగుకాల్వలతో బురదగావున్నది. అయినా 'దబదబ' నడిచిపోతున్నడు. కొద్దిదూరంలోనెవున్న 'కోల్ స్క్రీనింగ్' ప్లాట్ఫారమ్లోంచి దడదడ బొగ్గుపెళ్లలు బంకర్లలోపడుతున్నచప్పుడు వినబడుతుంది. ఎదురుగ గోదావరిఒడ్డుకు కొద్దిదూరంలవున్న పవర్ హౌజ్లోంచి కాంతి పైకిచిమ్ముతోంది నారాయణ యిరుకుసందులోంచి చిన్నవీధిలోకి వచ్చిండు. వీధిలో జనసంచారం రోజులాగే జోరుగావున్నది. వచ్చేపోయెవారితో సందడిగవున్నది. వెన్నెలవెలుగులో సన్ననిదుమ్ములేస్తున్నది. మామూలుగ అలవాటుతప్పని పందులు, కుక్కలు, గాడ్దులు ఆవీధుల్లో, వీధుల్లోని గుడిశెలచుట్టు తిరుగుతున్నయి. నారాయణకు ఒకామె ఎదురైంది. ఆమెనెత్తిమీద గంపనిండ సామానున్నది. ఆమెముఖంమాత్రం హుషారుగున్నది. "నీతలపండుపలుగ, కనబడ్తనేలెవ్వ" అని మోటు పరాశిక మాడింది నారాయణతో. నారాయణకు ఆమె వరసకు వదినఅవుతుంది. మరోసారి అయితే "నీఅసోంటోళ్లను ఎంతమందిని యీ సేతుల్తోని అవుతలవారేత్తనో వదినా!" అనేవాడు. కాని పరిసర పోనేపోయింది. "పిలగానికిఏమొపుట్టింది" అనుకుని వందు తిరిగి పోయిందామె. నారాయణ కొద్దిదూరంనడిచి ఒక పాన్షాప్ ముందున్న చెక్క-బెంచిపై కూర్చున్నడు షాప్లో పెట్రోమాక్స్లైటు వేడిగా వెలుగుతున్నది షాపుల కూర్చున్న దొడ్డుమొఖపాయినె పత్రికపట్టుకుని 'వరవర' విసురుకుంటూ."

618

"ఏంగావాలె తమ్ముడూ?" అని అడిగింది.

"పాన్ కట్టు"

"ఎన్నడులేంది యిదేంబుద్దిరో? ఏంపాన్ గట్టాలె"

"ఏదో ఒకటి"

"అందేందిరో పోరిమీద అలిగినవా" పరాశికమాడింది షాప్‌అతను, నారాయణ తనవెనుక ఎవరో నిలబడ్డట్టు అయేసరికి వెనుకకు తిరిగిచూసిండు, చూసిముఖం చిట్లించిండు.

"పొమ్మని అంటునె గిట్ల వురికత్త వేందిబిడ్డా?" అన్నడు నిమ్మళంగ వీరయ్య.

"వురికిరాక ఏంజెయ్యాలె?" మాటలు తయారుచేసిపెట్టుకున్నటు అన్నడు నారాయణ.

"అదిగాదుబిడ్డా రేపుపొద్దునపోతె సాయంత్రం తీసుకోనిరావచ్చుగద" వీరయ్య మాట పూర్తిగాకముందే మళ్లలేచి నిలబడి

"తీసుకచ్చుకోని ఎవలమంచంకిందపండవెట్టాలె" అన్నడు అని పాన్ అందుకుని యింటిముఖంబట్టిండు. వీరయ్యప్రాణం వుస్సురన్నది. షాపువాలా తండ్రీ కొడుకుల సంభాషణవిని వీరయ్యను పిలిచి "కొద్దిసేపు ఆట్లబెంచిమీదకూసో: లక్ష్మిరాజం వస్తడు" అనిచెప్పి ఎవరోవస్తే పత్రికలు అమ్ముకోవడంలో మునిగిండు.

వీరయ్యకు కొడుకుఅన్నమాటలు యాదొచ్చినయి వాడన్నమాటల్లో తప్పేం వున్నది అనుకున్నడు. ఆవయస్సు అటువంటిది. ఆవయసులో తాను సూర్యమ్మ కలసి పల్లెటూళ్లోగడిపిన వైభవం యాదికొచ్చింది. "ఛీ ఛీ ఒక్కకొడుకు, పెండ్లంటచేస్తె ఓగుడిశెకట్టియ్యకపోతి" అని విచారపడ్డడు. తనఅశక్తతమీద అసహ్యంవేసింది. "సీతల్లి! యిన్నేండ్లు బాయిపనిచేసినా ఒకకోటరుకూడ యియ్యకపాయె తంపిని." అని బయిటికే అనుకున్నడు. 'ఎట్లనన్నజేసి పోరనికి ఓగుడిశెకట్టాలె, రేపొద్దున బాయికాడ చెప్పాలె వీలైతే లచ్చిరాజంకు కూడచెప్పాలె. వాళ్లఅయితేనే కన యాడనన్న జాగ చూసి గుడిశె నిలబడెటట్టుచూస్తారు. నావొక్కన్నుంచి అయేపనిగాదుమారె., యింకా అగుతెపోరడు తెర్లయితడు "అనుకుంట కూర్చున్నడు.

"ఏం పెద్దయ్యా,. తీరిపారికూసున్నవు?"

"తమ్ముడింట్లనెవున్నడా?" అని వీరయ్యను వుద్దేశించి ఎవరో అడిగిండ్రు. వీరయ్యతలెత్తి వచ్చిన మనిషిదిక్కుచూసిండు. బాగాపరిచయంవున్నమనిషి.

619

అమ్మోరు మచ్చలమొఖం. బక్కమనిషి. అంతలోనె షాపుఅతను కలుగచేసుకుంటూ "నీకోసమె కూసున్నడు" అనిచెప్పిండు. "అట్లనా" అని చేతిలోవున్నపుస్తకాలు బెంచిపైపెట్టి విషయం చెప్పమని ఆసక్తిగఅడిగిండు లక్ష్మిరాజం. వీరయ్య క్రితంరాక జరిగిన తమయింటిసంగతి చెప్పిండు. అంతావిన్న తరువాత,

"పెద్దయ్యా యిది గుడిసెగుడిసెకథాగోతమే! నీకెరుగనే శానమందిచెప్తాండ్రు. ఏదోఒకటిచెయ్యాలె ఆ రైలుకట్టావల కంపిని ఖాలిజాగ బోలెడున్నది. కొద్దిగధైర్యం జేస్తె సూత్తిమనెటాలకు తలోగుడిశె ఏసుకోవచ్చు" అన్నడు లక్ష్మిరాజం.

"మాయ్యగాడుణాంచెను. అదేదో జెరజెప్పవ అయెటట్టుసూడు" అనిలక్ష్మిరాజంను ప్రాధేయపూర్వకంగ చెయ్యిపట్టుకున్నడు. చెయ్యివిడిపించుకొని "రేప్పొద్దున బాయి కాడ మనోళ్లందరికి చెప్తాం. అందరికీ యిదే యిబ్బందిగద. అదిగాక ఈగుడిసెల్ల ఒక్కబాయి కార్మికులులేరుగద, ఏదో ఓరాత్రిపీలుచూసుకుని గుడిశెల్ల మీటింగుబెడ్దాం. ఏదిఏమైన మేంగూడ ఓసారికలుసుకోనిమాట్లాడుకుంటం అయితె ఈవిషయంబయిటికి తెలుసుడు మంచిదిగాదు. రెండుమూడురోజుల్ల ఏదో ఒకటితెలుస్తదిగని నువ్వేం ఫికర్ పెట్టుకోకు." అని పుస్తకాలు తీసుకుని పోతుంటె వీరయ్య మళ్లదీనంగ అన్నడు. "నా రంధిపాత్తె నాకు నిమ్మళంవిడ్తా!" అన్నడు. "నేను తమ్మునితో చెప్తలేనె, అలుగుతె అయితమా పనులుముందుబడిచెయ్యాలెగని. నీకేంరంధిఅక్కర్లేదు నారాయణను ఓసారికలుపుకును" అని మరెవరోకలిస్తె మాట్లాడుకుంటపోయిండు. వీరయ్య కొంచెం నిమ్మళంగ యింటిదారిపట్టిండు.

## 2

ఉదయం ఏడుగంటలకు పదినిషాలుముందుగానే ఏడుగంటల సైరన్ ఏడ్చినట్టు కూసింది చీమల్లాగున సరసరలాడుతూ, సైకిల్ గంటలు గణగణలాడిస్తూ డ్యూటీలకు పోతున్నరు కార్మికులు. రోడ్డుమీద బొగ్గుట్రాన్స్పోర్టుచేసేలారీలు చాలావేగంగా బొగ్గు దుమ్ములేపుకుంటు పరుగెత్తుతున్నాయి. సైకిల్ మోటార్లు యింకా పెద్దఅధికార్లు, అన్నీ కలిసి ఆరోడ్డంత చాలాసందడిగ వురుకులు పరుగులమీదవున్నది. అటువంటి లారీ రోడ్డుకు రైల్వేలైనుకు మధ్య అరకిలోమీటరుపొడుగునా నిన్నటిదాంక ఖాలీగకన్పించిన జాగాల్లో యీరోజు కన్పిస్తున్న గుడిశెల్ని చూస్తూ ముగ్దులైపోతున్నరు కార్మికులు. మూతుల్లు ముడిచిముడిచి చూస్తుపోతున్నరు అధికార్లు. ఎంతలేదన్నా అయిదారొందల పైచిలుకు గుడిశెలు. అవన్ని తాత్కాలికంగ వేసుకున్నవేనని చూసేవాళ్ల చూడంగనే

అనుకుంటున్నరు. వెదురుబొంగులతో, తడికలతో తెల్లారేసరికల్లా గుడిశెలులేచికూర్చున్నాయి, తలుపులుగోడలు పైకప్పులు అన్నీ కంకతడుకలే కొంతమంది కార్మికులు మాత్రం "యిదంతప్లాను ప్రకారమే జరిగుంటది" అని తీర్మానించుకున్నరు. యీ ఖాలీజాగాలో గుడిశెలువేసుకోవడం చూసిన కాలరీ కార్మికులుకొందరు మరునాడు తెల్లారెసరికల్లా ఖాలీగవున్న కంపినిభూముల్ని తలాయింత హద్దురాళ్లపాతి యిండ్ల కోసం ఆపేసుకున్నరు.

నారాయణకు మూడోవరుసలో అయిదోయిల్లువచ్చింది. చంద్రినితీసుకవచ్చిండు. ఒక్కొక్క గుడిశెలో ఒక్కొక్క చిన్న సంసారం. అంతా దాదాపు పడుచువాళ్లే! వాళ్లలో ఒకటే సంతోషం, ఏదోసాధించామని తృప్తి. ఆ కొత్తగుడిశెల ప్రాంతమంత వెదురు వాసనవేస్తుఅదోరకంగ బాగున్నది అంతా ఆ గుడిశెకూ యీ గుడిశెకు ఆసుగొయ్యలతీరుగ హడావిడి చేస్తున్నారు. ఓ వారంరోజులు గడిచినయి. నారాయణ ఇంటికి అటుఅత్తగారు యిటుఅవ్వగారు వచ్చి మంచిచెడు కనుక్కపోతున్నరు. యిద్దరు వియ్యపురాళ్లమధ్య మంచి సఖ్యతకూడ కుదిరిందిప్పుడు. నారాయణ వారంరోజుల్లో నాలుగురోజులు సెలవు పెట్టిండు. భార్యతోకలిసి మూడు సినిమాలు చూపిండు. యింట్లోకి కావాల్సిన సామాను కొనుక్కోమని తన జీతంలోంచి కూడ కొంత కొడుక్కియిచ్చిండు వీరయ్య. రెండువందలరూపాయలు గుడిశెక్కావలసిన కంకబొంగులు, తడికెలు వగైరాకు ఖర్చుఅయినవి. యింకా బాగనె మిగిలింది. యింట్లోకి కొంత సామానుకొనుక్కున్నడు. మిగిలిన దాంట్లోంచి 'గుడిశెల కమిటీ'కి సంతోషంగ లెక్కప్రకారం యిచ్చుకున్నడు. ఆ విధంగ చంద్రితో కలిసి మహదానందంగ గడుపుతున్నాడు నారాయణ. యిక కష్టం తీరిందని అనుకున్నరు. కొన్నాళ్లకి నాలుగు గోడలులేపుకొని పైన నాలుగు సిమెంటురేకులు వేసుకుంటె చింతతీరుద్దని తలపోసిండుప్రి. గుడిశెవెనుక నాటవలసిన బంతిచెట్లగురించి చంద్రి ఆలోచించింది. కాని కార్మికులు ఒకటి తలిస్తే మేనేజిమెంటు మరోటితలిచె!

## 3

వాళ్ల ఆనందాన్ని నింపుకపోవుటానికి ఒకనాటి తెల్లవారుఝామున పదిలారీలు, వందమంది సాయుధులైన పోలీసులు రెండు వందలమంది గనుక కంపెనీ వాచ్మన్లు, పోలీస్‌యిన్‌స్పెక్టర్, కంపెని వాచ్‌మన్‌యిన్‌స్పెక్టర్ వచ్చిదిగిండ్రు. ఆమీన్‌దిగుతూనె లాఠీకర్రి అటూయిటుతిప్పుకుంట గుడిశెల ముందటికివచ్చిండు

వ్యూహించిన పరిణామంగనుక చాలామంది కార్మికులు బెదరలేదు. అప్పటికే గుడిశె ల్లోని ఆడామగా వీధుల్లోకి వచ్చిచేరిండ్రు.

అమీన్ నారాయణగుడిశెముందుకచ్చి ఆగిండు. తడికమీదకర్రతో ఓదెబ్బ వేసిండు. నారాయణ గుడిశెలోపల్నుంచి ఠఃయు....మని బయటకువచ్చిండు. చంద్రి కూడ గళుమల నిలబడిచూస్తున్నది.

"ఏంరా? గుడిశెలు ఎవల్నడిగివేసుకున్నరాడ్రి?" పెద్దజమీందారు తీరుగనె అడిగిండు అమీన్. మరివాళ్లది దేశముఖుల వంశం

"కంపెని జాగానేనాయె! కంపిన్లపన్జెనెటోళ్లమేనాయె ఎవళ్నడుగుడేంది".
నారాయణ జవాబుల వినయంలేదని కోపంగచూసిండు అమీన్.

"కావన్నంటెమేం జి. యమ్ (ఇ.డి.)ను అడుగుతమ్‌గని గుడిశెలు పీకుటా నికి వీల్లేదు" జబర్‌దస్తిగ పిల్లికండ్ల కార్మికుడొకడు ముందుకచ్చిండు. ఆ కండ్ల దిక్కు గుర్రుగ చూసిండు అమీన్. చూసి ఒకడుగుముందుకువేసి,

"అంతా మీ యిష్టమైతె నడుమమేయెందుకురా సువ్వర్...."అన్నడు.

"సువ్వర్ 'గివ్వర్ అంటె బాగుండద"ని ఒకడుగు కూడ వెనక్కివేయకుండనే అన్నాడు అదే కార్మికుడు.

"మాట్లాడుకునేది మాట్లాడక గాతిట్టుకునుడుఏంది" ఒకామె.

"గుడిశెలు పీకుతరా! పీకించాలా" ఒకపోలీసు ముందుకచ్చిండు.

"నీకేమైతాందయ్యా.... లావు....ఏమో మీ తాతపెరట్లఏసుకున్నట్టు మాట్లాడ్తానవ్?" గదమాయించినట్టు ఓదెమ్మ అన్నది.

"చూసిరమ్మంటె కాల్చుకతినచ్చినట్టు, వీళ్లజులుమేదందిది" పోలీసువెనక్కి తగ్గిండు. "తెచ్చిపెట్టుకున్నధైర్యంకాదు" అని ఒకడన్నడు మరొకనితో మెల్లగ

"పీకిపారేసుటానికిఏసుకోలేదు" జారుతున్న పిల్లలను ఎగదోసుకుంట ఒకామె ముందు కచ్చింది.

"అసలు పోలీసులకు గిదింతోని ఏమి సంబంధం?" పాయింటులాగింది బెల్లంపల్లి లచ్చమ్మ.

622

"ఎవరెందుకు వేయించుతరయ్యా? కడుపునొచ్చెనోడు వోమ బుక్కతడుగని" కొమురయ్య మందిలకెల్లి ముందుకచ్చి అన్నడు.

"బాగతింటె కడుపు నొస్తదిబిడ్డా! గుడిశెలెవలుఏయించిండోరి పేర్లుచెప్పు" అమీన్.

"మళ్లగట్లనె అడ్గుతావేందయ? వుండుటానికి జాగలేక మేం అందరం కలిసే ఏసుకున్నం. దానికిమీరు తఖర్దమ్ చేస్తె ఎట్లనయ?" అని గాజులు గలగలలాడు తుంటె పిల్లవాన్ని పొదివి పట్టుకుని ఒక లంబడి స్త్రీ అన్నది.

ఆమెచంకలవున్న చిన్నపిల్లవాడు అమీన్‌మొఖంమీద గొర్రెకొమ్ముల తీరుగ వున్నమీసాలు గొంగళిబొంతపురుగులతీరుగ కదులుతుంటే చాలాతమాషగచూస్తున్నడు. అమీన్ కొమురయ్యదగ్గరికివచ్చి బుజంమీద లాఠీఆనించి,

"లావులావు ముంధొస్తున్నవు లీడరువా బిడ్డ? గుడిశెలుఏయించింది రాడికలోల్లా యిష్టోల్లా? చెప్పుబిడ్డ నీకేం బయంలేదు." అన్నడు చిన్నగ లాఠీతోకొడుతూ.

"ఏమొదొంగన్ జేసినట్టు జేస్తున్నవ్ ముందీకట్టైతియ్....యిష్టోల్లట రాడికలో ల్లట! యిగ గవాళ్లకే గుడిశెలుఅక్కరగని ఎవనికిఅక్కెరలేదు. " అన్నడు కొము రయ్య చీదరించుకున్నట్టుగ.

"యిట్లయితే ఏడచెప్తర్ బేవకూఫ్స్! లోపలేసితంతెచెప్తరు" అనుకుంట వెనక్కుతిరిగి "పీన్నిపట్టుకోండి" అనిచెప్పిండు. కొమురయ్యభార్య కొమురయ్యను వెనక్కుతోసి ఆమెముందుకచ్చింది, కొమురయ్యతప్పించుకో చూస్తున్నాడని అను మానించిన పోలీసుమందిలోంచి ముందుకుపోబోయిండు. ముసలోని చేతికట్టె కాళ్లల్లయిరికి పోలీసుబోర్లబొక్కపడ్డడు. లోపలున్నపోలీసులు పడిపోయిన పోలీసు దగ్గరకి రాబోయిండ్రు అంతే.... గడబిడమొదలైంది. నూకేసుకునుడు, దొబ్బేసు కునుడు, తిట్టుకునుడు దాకవచ్చింది. లాఠీలు కార్మికులమీద యిష్టంవచ్చినట్టుపడ్డయి. పిల్లలుఏడుస్తుంటే కొంతమందిస్త్రీలు శాపనార్థాలకిదిగిండ్రు. అపురూపంగ కట్టుకున్న పిట్టగూళ్లవంటి గుడిశెల్ని వాచ్‌మన్నుపీక్కొని లారీల్లోవేసుకుంటుంటె వాళ్లగుండెల్ని ఎవరోచేత్తో పెకలించినట్టు అయిందివాళ్లకు. వాళ్లనెత్తురు పొంగింది. పిడికిల్లుబిగుసుకు పోయినయి. అటునుంచి తుపాకులుపేలినయి యిటునుంచిరాళ్లుపడ్డయి వురుకులు పరు

నట్టు వురికిండ్రు. యిరువైమంది కార్మికుల్ని ఏడుగురు స్త్రీలని యిద్దరుపిల్లలతోసహా అరెస్టుచేశారు. అరగంటలో అయిదువందల గుడిశెల్నిపీకి పదిలారీలలో వేసుకుని కంపెని మెయిన్‌స్టోర్‌కుపోయిండ్రు. మళ్ల ఎప్పటితీరుగనె ఆప్రదేశం వెలవెల బోయింది. దెబ్బలుతిన్న కార్మికజనం పాతగుడిశెలదిక్కువురికిండ్రు. చంద్రిఏడ్చు కుంట అప్వగారింటికిపోయింది రోడ్డుపై లారీలు రైల్వే,లైనుపై వ్యాగెన్లు బొగ్గునింపు కొని ఏమీ ఎరగట్టు పోతూనేవున్నాయి. ఆరోజంతగుడిశెల్లో వుద్రిక్తతచోటు చేసుకున్నది.

## 4

డ్యూటీలకు పోతున్నపుడు, బొగ్గుబాయిలకుదిగి పనిచేస్తున్నపుడు తిరిగివస్తు న్నపుడు ఒకరికొకరు గుసగుసలుమొదలుబెట్టిండ్రు. లక్ష్మిరాజం, బాలయ్యవంటి కార్మి కులు మళ్ల గుడిశె గుడిశెకు తిరుగుతున్నరు.

వేయివిధాల నచ్చచెప్తున్నరు. సందుగొందుల్ల పోలీసు జీబులుగూడ వురుకుతనే వున్నాయి. కాళ్లకు బలపాలు కట్టుకున్నట్టు తిరిగి కార్మికుల్ని, మిగితా గుడిశెలకమిటీ మెంబర్లని కుప్పేసిండ్రు. దూరంగా వీధులన్ని కావలికాండ్రతోవున్నయి. మసక వెన్నెట్ల మీటింగు మొదలైంది. లక్ష్మిరాజం పక్కగుడిశెలనుంచి కొంచెం బయటకు వచ్చిండు. కార్మికులనుద్దేశించి.

"కామ్రేడ్స్ .... మనం అనుకున్నట్టుగనె గుడిశెలుఏసుకున్నంకని తొత్తు యూనియన్ల మద్దతుతో పోలీసులసాయంతో కంపెని మన గుడిశెలు పీకించింది. యిదంత మీకెరుకే. సమయం మంచిగలేదు. తొందరగ మనం మాట్లాడుకోవాలె. అందుకని మళ్లమనంఏంజేస్తే మంచిగుంటదో మీకు తోచిందిమీరు చెప్పండి?" అని వూకున్నడు

"ఏంజేసుడేంది. నీయక్క బాయిలుబందువెడ్తె తెల్తదితడాఖ."

గుంపుల్నుంచిరాయివిసిర్నినట్టు ఒక కార్మికుడన్నడు. ఒకాయన కోపంగ లేసి పొగాకును తుపుక్కున వుమ్మి

624

"అనుటానికేంది? ఎన్నైనఅనవచ్చు. కని వూకె బాయిలు బందువెడ్తె

"మరేంజేసుడయ్యా?" సందుపండ్లల్ల పుల్లకుచ్చుకుంటు ఒక కార్మికుడు. "అరెస్టు చేసినోల్లను యిడిపియ్యాలెముందు" వెనుకనుంచిఎవరో। దానిమీద ఓ ముసలాయన కసురుకుని లేచి నిలబడి " ఏదోఓటి చెయ్యాలె, వాల్లను యిడిపిచ్చుడు మల్ల గుడిశెలు నిలబడెటట్టుచూసుడు. రొండు ఒక్కపనితోనేకావాలె" అని కూసున్నడు.

"కలెక్టరుకు చెప్తె?" ఒకడు.

"పానంబోతుందిరకొడుకా అంటె। పుడుకుడుకుఅంబలి తాగిఅత్తానవుండు. అన్నట్టుగ అయిద్ది" మరో కార్మికుడు.

"మరి కోర్టుల కేసుబెడ్తె?" అనుమానంగనె ఇస్మాయిల్ సనిగిండు. అందరు గఁయ్‌మని లేచిండ్రు.

"ఏందని కోర్టుకెక్కుతవ్రి?"

"కోర్టంటె మాటలా?"

"వెయిలకు వెయిలు పైసలుగావాలె"

"ఆపతి పడంగ తోలితె అంబాడంగ అచ్చినట్టు అయిద్ది"

"కోడికోసం కోర్టుకు బోతె కొంపే అమ్ముడుబోయిందట ఎనుకట"

"కోర్టులు గీర్టులు జాన్తానహీ!" దూదేకుల సాయెబు

"సేత్తె మనమే ఏదో ఒకటి సెయ్యాలెగని ఒగనిమీద ఆశపడద్దు" అని మరో మనిషి సలహా।

"అనుకునేదేదో జెప్పనఅనుకోండ్రి. మల్ల పోలీసులత్తె కొట్టుకోలుమొత్తుకోలు" అన్నది ఒకామె.... "పోలీసులంటే మీఆడోల్లకు లడలడాంటది."

"బొ పిలగా.... మొన్న వురికినోల్లంత ఆడోల్లే" అన్నది అదేస్త్రీ. కొద్దిసేపు అటూయిటూ చర్చించుకున్నమీదట అందరి అభిప్రాయాలు కనుక్కున్న మీద లక్ష్మి రాజం తనఅభిప్రాయం చెప్పిండు. చెప్పి అందరిదిక్కు పరిశీలనగ చూసిండు. అందరు సంతృప్తిగ తలలాడించిండ్రు. అది రహస్య మీటింగు గనక ఆగిపోయిండ్రి. లేకపోతే గింగుర్లెత్తె నినాదాలు చేసేవారు. అనుకున్నదాన్ని ఆచరణలో పెట్టడం ఆ రాత్రికిరాత్రె మొదలుపెట్టిండ్రు.

## 5

తెల్లవారింది. బొగ్గుబావులు యథాప్రకారం నడుస్తున్నాయి. వాటినడకల గురించి రాతకోతలుచూసే కంపిని ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు (E.D) కార్యాలయం ముందు

# కమ్యూనిస్టు ప్రణాళిక - ఒక చారిత్రిక పరిశీలన

త్రిపురనేని మధుసూదనరావు

( గత సంచిక తరువాయి )

ప్రణాళికలో రెండవభాగం కార్మికులూ- కమ్యూనిస్టులూ మొదటిభాగానికి పరిణత వివరణగా, వయస్సుపెరిగినట్టుగా గతితార్కిత కొనసాగింపుగా రాయబడింది. కమ్యూనిస్టులు అంటే కార్మికవర్గాన్ని స్వవర్గచైతన్యవంతంచేసే అగ్రగామిదళం. బూర్జువావర్గపతనమూ, కార్మికవర్గవిజయమూ అనివార్యమని ప్రథమభాగంలో రుజువు చేయబడింది. ఆ విజయాన్ని సాధించేమార్గాలుఏమిటి? కార్మికవర్గం పోరాటం ఎలా చేస్తుంది? బూర్జువావర్గాన్ని నాశనంచెయ్యడం అంటే ఏమిటి? కార్మికవర్గరాజ్యంఎలా ఉంటుంది? అసలు కమ్యూనిజం అంటే ఏమిటి? మొదటిభాగంలోని ప్రతిపాదనల నుంచీ పుట్టే ఈ ప్రశ్నలకి సమాధానాలే రెండవభాగంలోనివస్తువు. కార్మికులకీ కమ్యూనిస్టులకీ గాఢానుబంధం లేకపోతే బూర్జువావర్గం పతనంకాదు. సిద్ధాంతరీత్యా కార్మికులు కమ్యూనిస్టులుకాకపోతే బూర్జువావర్గంమీద విజయాన్ని సాధించలేరు. కమ్యూనిస్టులకు కార్మికవర్గ ప్రయోజనాలకి భిన్నమైన, విడిగాఉండే ప్రయోజనాలు ఏమీ ఉండవు. కార్మికులు ఒకవర్గంగా రూపొందడం, బూర్జువాల ఆధిపత్యాన్నికూలదోయడం, కార్మికవర్గం రాజకీయాధికారాన్ని పొందడం కమ్యూనిస్టుల తక్షణ కర్తవ్యం. కమ్యూనిస్టులు వాస్తవ, నిర్దిష్టపోరాటాలనుంచీ నిర్ధారణలను చేస్తారు.

---

వుద్యోగులుమాత్రం చిన్నచిన్న వాహనాల్తో నిలిచిపోవాల్సివచ్చింది! చిన్నవుద్యోగులంత సంతోషంగున్నరు. కార్యాలయం చుట్టువున్న విశాలమైన ఆవరణలోని వేపచెట్ల కింద రేకుల షెడ్లకింద, కార్యాలయం వరండాలోపల ఒకచోటేమిటి? సందులేకుండ కార్మికులు సంసారాలతో దిగిండ్రు.

అడవాళ్లు నిమ్మళంగ బొగ్గుపొయ్యిలు అంటించుకుంట ముచ్చట్లుబెట్టుకుంటున్నరు. గడంచెల్లో కొందరు కార్మికులు నిర్భింధిగ నిదురపోతున్నరు. పసిపాపలు ఏడుస్తుంటె ముసలివారు సముదాయిస్తున్నరు.

వెనకగా కంపెని ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కారువచ్చిఆగింది. వాచ్‌మన్ బితుకు బితుకుమని చూస్తూ శాల్యూట్ కొట్టిండు. డైరెక్టరు ముందుకు చూసి కనుబొమలు ముడి వేసిండు. ఆయనకు నాలుగురోజులకిత్రం గుడిశెలు పీకేయించిన సంగతి జ్ఞాపకం వచ్చింది. అట్ల జ్ఞాపకం వచ్చేసరికి ఆయన ముఖంల రకరకాల భావాలు రంగులు మారుతోన్నట్టు.........